తెలుగు దినపత్రిక

ప్రభాత
jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 93

పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి

సోమవారం, 16-10-2023

విలేకర్లు కావలెను

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు.. కథనాలు... ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా? మీ కలాలకు పదును పెట్టండి....

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com

9391 544 889 call me

## అన్నీ మా మేనిఫెస్టోలోని అంశాలే..

# కాపీ కొట్టారు

### బీఆర్ఎస్ మేనిఫెస్టోపై రేవంత్




**జయభేరి, హైదరాబాద్ :**

మహిళలకు రూ.3 వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్ తదితర హామీలతో సీఎం కేసీఆర్ ఇవాళ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రకటించారు. ఈ మేనిఫెస్టోపై తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శనాత్మకంగా స్పందించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీలను పోలిన హామీలను బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచారని ఆరోపించారు. "మహాలక్ష్మి పథకం కింద మేం రూ.2,500 అంటే కేసీఆర్ ఇవాళ రూ.3 వేలు అన్నారు... ఆడబిడ్డలకు మేం రూ.500 గ్యాస్ సిలిండర్ అంటే ఆయన రూ.400 అన్నాడు... పెన్షన్ల విషయంలో మేం రూ.4 వేలు అంటే ఆయన రూ.5 వేలు అన్నాడు... మేం ఇందిరమ్మ భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ.15 వేలు ఇస్తామంటే... ఆయన ఇప్పుడు రూ.16 వేలు ఇస్తామంటున్నాడు.

ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అంటూ గతంలో సారా పాటలు నిర్వహించేవారు. అయితే, ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అనకుండానే కేసీఆర్ మమ్మల్ని కాపీ కొట్టి పెద్ద లోయలో పడిపోయారు. ఇప్పుడు నేను చెప్పదలుచుకున్నది ఏంటంటే... రాష్ట్రం దివాళా తీయడమే కాదు, కేసీఆర్ బుర్ర కూడా దివాళా తీసింది. కేసీఆర్ లో ఆలోచించే శక్తి సన్నగిల్లింది. కేసీఆర్, బీఆర్ఎస్ ఇక ఎంతమాత్రం స్వయం ప్రకాశకులు కాదు. కేసీఆర్, ఆయన పార్టీ పరాన్నజీవులు. పక్కవాళ్ల మీద ఆధారపడి బతికేవాడు పరాన్నజీవి. ప్రజా సంక్షేమం పట్ల ఆలోచన, చిత్తశుద్ధి బీఆర్ఎస్ పార్టీలో లోపించాయనడానికి వాళ్ల మేనిఫెస్టోనే నిదర్శనం.

గత రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాగితంపై రాసుకుని ఇవాళ బీఆర్ఎస్ మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మేం రూ.4 వేల పెన్షన్, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటే... అదెలా సాధ్యమవుతుంది? అంటూ ఇన్నాళ్లు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు వారి మేనిఫెస్టో పట్ల ఏం సమాధానం చెబుతారు?

రైతులకు మేం ఇందిరమ్మ భరోసా కింద రూ.15 వేలు ఇస్తామంటే... అదెలా సాధ్యమవుతుంది అన్నారు... పేదలకు ఇళ్ల స్థలాల కోసం రూ.5 లక్షలు ఇస్తామంటే... నిధులు ఎక్కడ్నించి తెస్తారు అని మమ్మల్ని ప్రశ్నించారు... రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద మేం రూ.10 లక్షలు ఇస్తామంటే... అది అసాధ్యమన్నారు... ఇప్పుడదే బీఆర్ఎస్ నేతలు రూ.15 లక్షల బీమా అని ప్రకటించారు. కేసీఆర్ బీమా అంటూ మరో రూ.5 లక్షలు అంటున్నారు. ఈ విధంగా కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు సొంత ఉనికిని, గుర్తింపును కోల్పోయారని వారి మేనిఫెస్టో చూశాక అర్థమైంది. నేడు బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలు చూశాక వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్సేనని, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని నాలుగు కోట్ల మంది ప్రజానీకానికి అర్థమైంది. ఈ హామీలను ఎలా అమలు చేస్తారు? అని మమ్మల్ని అడిగే అర్హతను కేసీఆర్ కోల్పోయారు" అంటూ రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు.



# కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల శంఖారావం

"హుస్నాబాద్ నియోజకవర్గం వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం శ్రీ కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల శంఖారావాన్నిపూరించారు. 'హుస్నాబాద్ అన్నాదమ్ముళ్లు, అక్కచెల్లలకు నమస్కారాలు. 2018లో శాసనసభ ఎన్నికల మొదటి సభలో నేను ఇక్కడికే వచ్చి ప్రసంగించడం జరిగింది. హుస్నాబాద్ గడ్డ ఆశీర్వాదంతో ఆనాడు 88 సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించాం. ఈ సారి కూడా ఇక్కడి నుంచే జైత్రయాత్ర ప్రారంభించాలని పెద్దలు చెప్పారు. హైదరాబాద్‌లో అభ్యర్థులకు బీఫారాలు అందజేసి, అక్కడి నుంచి మేనిఫెస్టో ప్రకటించి నేను మీ దర్శనానికి వచ్చాను. ఈ సభలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని కోరుతున్నా. నేను చెప్పే మాటలు విని విడిచిపెట్టి వెళ్లొద్దు. పట్టణంలో బస్తీలో, గ్రామానికో, తండానికో పోయిన తర్వాత కేసీఆర్ నాలుగు మాటలు చెప్పిండు.. ఇందులో నిజమెంత అని ఆలోచించాలి' అన్నారు."

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తేదీ (నవంబరు 30) వెల్లడైన నేపథ్యంలో సీఎం కేసీఆర్ సమరశంఖం పూరించారు. ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ కు వచ్చిన కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు పోటీ ఇచ్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలు ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ స్కీములు ఆషామాషీగా ఉండవని, దేశానికే ఆదర్శంగా ఉంటాయని స్పష్టం చేశారు.


### మేనిఫెస్టో అంశాలు

- సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ. 3 వేల చొప్పున భృతి
- తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం.. 93 లక్షల కుటుంబాలకు లబ్ది
- రూ. 5 లక్షలతో బీమా సౌకర్యం... ప్రీమియం ప్రభుత్వమే చెల్లించేలా ఏర్పాట్లు
- సాధారణ మరణానికి కూడా కేసీఆర్ బీమా వర్తింపు
- తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు సన్న బియ్యం... 'తెలంగాణ అన్నపూర్ణ' పథకం ద్వారా సన్నబియ్యం సరఫరా
- ఆసరా పింఛన్ల మొత్తం దశలవారీగా పెంపు
- పింఛన్లు ఏడాదికి రూ. 500 చొప్పున రూ. 5 వేల వరకు పెంపు
- రైతు బంధు మొత్తం దశలవారీగా రూ. 16 వేల వరకు పెంపు... ముందుగా రూ. 12 వేలకు పెంపు
- అక్రిడిటేషన్ జర్నలిస్టులకు రూ. 400కే సిలిండర్
- జర్నలిస్టులకు రూ. 15 లక్షల ఉచిత వైద్య సేవలు
- ఆరోగ్యశ్రీ బీమా మొత్తం రూ. 15 లక్షలకు పెంపు
- దివ్యాంగులకు పెన్షన్ రూ. 6 వేలకు పెంపు
- పేద మహిళలకు రూ. 400కే గ్యాస్ సిలిండర్
- హైదరాబాదులో మరో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం
- అనాథ బాలల కోసం పటిష్టమైన అర్బన్ పాలసీ
- అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేత
- ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు
- అసైన్డ్ భూముల సొంతదారులకు పట్టా హక్కులు
- ఓపీఎస్ డిమాండ్ పై ఉన్నతాధికారులతో కమిటీ

## యుద్ధ బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్నాం



ఇజ్రాయెల్ తో యుద్ధంలో తలమునకలుగా ఉన్న హమాస్ కు మరో తీవ్రవాద సంస్థ హెజ్బొల్లా నుంచి బహిరంగ మద్ధతు లభించింది. ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా హమాస్ చేస్తున్న యుద్ధంలో హమాస్ కు మద్దతుగా యుద్ధ క్షేత్రంలో దిగడానికి సిద్ధంగా ఉన్నామని లెబనాన్ లోని హెజ్బొల్లా సంస్థ ప్రతినిధి ప్రకటించారు. ఇజ్రాయెల్ పై పోరాటంలో హమాస్ కు మద్దతుగా యుద్ధంలో దిగడానికి సిద్ధంగా ఉన్నామని లెబనాన్ లోని ఇరాన్ అనుకూల తీవ్రవాద సంస్థ హెజ్బొల్లా ప్రకటించింది. సరైన సమయం రాగానే హమాస్ కు మద్దతుగా యుద్ధంలో దిగడానికి సర్వ సన్నద్ధంగా ఉన్నామని హెజ్బొల్లా డెప్యూటీ చీఫ్ నయీమ్ ఓసెమ్ ప్రకటించారు. లెబనాన్ లోని బీరుట్ లో హమాస్ కు మద్ధతుగా జరిగిన ఒక ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. హమాస్ కు మద్ధతు ఇవ్వవద్దని, యుద్ధంలో ఇజ్రాయెల్ కు వ్యతిరేకంగా పోరాడకూడదని తమపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోందని వెల్లడించారు. ఆ ఒత్తిడులకు తలొగ్గబోమని, సరైన సమయం రాగానే పాలస్తీనాకు చెందిన సోదర సంస్థ మిగతా 2 లో



## జనసేనతో ఉమ్మడి కార్యక్రమాలు.. టీడీపీ సమన్వయ కమిటీ ఏర్పాటు!

పొత్తు కుదరడంతో టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడి కార్యాచరణ కోసం సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకున్నాయి. ఇప్పటికే జనసేన నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయగా, తాజాగా టీడీపీ సమన్వయ కమిటీని ప్రకటించింది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న సంగతి తెలిసిందే. రెండు పార్టీలతో మధ్య సమన్వయం టీడీపీ ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సభ్యులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, పితాని సత్యనారాయణ, తంగిరాల సౌమ్యను నియమించారు. టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యక్రమాలను ఈ కమిటీ సమన్వయం చేయనుంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని ఇప్పటికే ఈ రెండు పార్టీల ముఖ్యనేతలు ఇప్పటికే ప్రకటించారు. టీడీపీతో సమన్వయం కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటికే ఓ కమిటీ ప్రకటించారు. జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా పనిచేసిన నాదెండ్ల అనుభవం ఇందుకు ఉపయోగపడుతుందని పవన్ అన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించడమే లక్ష్యం



**జయభేరి, ఖానాపూర్ :**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ మరో రెండురోజుల్లో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. టికెట్ వచ్చినా, రాకపోయినా కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖ నాయక్ రెండు రోజుల్లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. టికెట్ వచ్చిన రాకపోయినప్పటికీ కాంగ్రెస్ లో చేరాలని రేఖా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నియోజకవర్గంలోని జన్నారం, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. ఖానాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్రం అభ్యర్థిగా పోటీలో దిగిన గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయకపోయినప్పటికీ ఒక ఎస్టీ మహిళని చూడకుండా టికెట్ కోత విధించారని, ప్రణాళిక ప్రకారమే అభివృద్ధిని ఆపేశారని, నియోజకవర్గంలో మిగతా 2 లో



## వరకట్న వేధింపులకు మహిళ బలైంది!

**జయభేరి, మహారాష్ట్ర :**

మహారాష్ట్రలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. వరకట్న వేధింపులను తట్టుకోలేకపోయిన ఓ మహిళ.. ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు తీసుకుంది. మహారాష్ట్ర పాల్‌గఢ్ జిల్లాలో జరిగింది ఈ ఘటన. నల్లా సోపారా అనే ప్రాంతానికి చెందిన వ్యక్తితో.. 2022 మేలో 24ఏళ్ల మహిళకు వివాహమైంది. అతను.. ఓ ప్రైవేట్ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి జరిగిన రెండు నెలలకే.. ఆ మహిళ, తన ప్రశాంతతను కోల్పోయింది. 'ఇంటి నుంచి రూ. 5లక్షలు తీసుకురా' అని మహిళపై ఆమె భర్త తల్లిదండ్రులు ఒత్తిడి చేశారు. కానీ మహిళ తరఫు కుటుంబసభ్యులు వరకట్నం డబ్బులు ఇవ్వలేకపోయారు. ఈ క్రమంలో.. మహిళ, తన తండ్రితో తన బాధను పంచుకుంది. "ఓసారి నేను నా కూతురికి ఫోన్ చేశాను. వరకట్నం కోసం అందరు వేధిస్తున్నారని చెప్పింది. కొడుతున్నారని కన్నీరు పెట్టుకుంది. ఇక తట్టుకోలేదని చెప్పింది," అని ఆ మహిళ తండ్రి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. అత్తింట్లో.. ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఈ విషయాన్ని స్థానికులు.. బాధితురాలి తండ్రికి ఫోన్ చేసి చెప్పారు. మరోవైపు ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని పరిశీలిస్తుండగా.. చేతిలో కొన్ని అక్షరాలు కనిపించాయి. తన చావుకు కారణం, తన భర్త, అత్తామామలేనని చేతిలో రాసుకుని ఆ మహిళ ప్రాణాలు విడిచింది. అదే సమయంలో.. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, ఫిర్యాదు చేశాడు బాధితురాలి తండ్రి. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మహిళ భర్తతో పాటు అతని తండ్రిని కూడా అరెస్ట్ చేశారు. ఈ వార్త స్థానికంగా కలకలం సృష్టించింది. ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను శిక్షిస్తామని మహిళ కుటుంబానికి పోలీసులు హామీనిచ్చారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## యుద్ధ బరిలో దిగడానికి సిద్ధంగా ఉన్నాం

హమాస్ కు మద్దతుగా యుద్ధ రంగంలోకి దిగుతామని ఆయన స్పష్టం చేశారు. "అగ్ర దేశాలు, అరబ్ దేశాలు, ఐక్య రాజ్య సమితి ప్రతినిధులు మనల్ని ఈ యుద్ధంలో హమాస్ మద్దతుగా పోరాడవద్దని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒత్తిడి చేస్తున్నాయి. ఆ ఒత్తిడులను పట్టించుకోబోం. సరైన సమయం రాగానే యుద్ధంలోకి దిగుతాం" అని తేల్చి చెప్పారు. హెజ్బొల్లా సంస్థను అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇజ్రాయెల్ పై హమాస్ ప్రత్యక్ష దాడులను ప్రారంభించి నేటితో 8 రోజులు. సరిహద్దుల్లోని విద్యుత్ కంచెను ధ్వంసం చేసి వందల సంఖ్యలో ఇజ్రాయెల్ లోకి చొరబడిన హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ లో మారణ హోమం సృష్టించారు. ఇళ్లల్లోకి చొరబడి పౌరులను దారుణంగా చంపేశారు. గాజా నుంచి ఒక్కరోజే 5 వేలకు పైగా రాకెట్ల ను ప్రయోగించి దాదాపు 1000 మంది వరకు ప్రాణాలు తీశారు. ఆలస్యంగా తేరుకున్న ఇజ్రాయెల్ హమాస్ పై యుద్ధం ప్రకటించింది. దాదాపు గత వారం రోజులుగా హమాస్ ఆధిపత్య ప్రాంతాలపై వైమానిక దాడులతో విరుచుకు పడుతోంది. ఇజ్రాయెల్ దాడుల్లో గాజాలో దాదాపు 500 మంది చిన్నారులు సహా 2 వేల మంది వరకు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.
మరోవైపు, ఇజ్రాయెల్ ప్రత్యక్ష యుద్ధానికి సిద్ధమవుతోంది. వేల సంఖ్యలో సైనికులు, యుద్ధ ట్యాంకులను సరిహద్దుల్లో మోహరిస్తోంది. నేరుగా గాజాలోకి చొరబడి హమాస్ ను అంతమొందించాలని కృత నిశ్చయంతో ఉంది. ఇప్పటికే 24 గంటల్లో గాజా ను వదిలి వెళ్లాలని అక్కడి పౌరులకు అల్టిమేటం జారీ చేసింది. దాంతో, వందల సంఖ్యలో గాజా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. గత శనివారం నాటి హమాస్ దాడిలో ఇజ్రాయెల్ పౌరులు వందల సంఖ్యలో చనిపోవడంతో.. ఇక హమాస్ తో చావో, రేవో తేల్చుకోవాలని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంది.

## ఓడించడమే లక్ష్యం

ఎలాంటి అభివృద్ధి చేయలేదని టికెట్ ఇవ్వలేదని ఓ మంత్రి చెప్పడం విడ్డూరమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించడమే తన ముందున లక్ష్యం అన్నారు.

**బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమే లక్ష్యం**

ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు స్థానికేతరులతో ఇప్పటికే చాలాసార్లు మోసపోయిన విషయాన్ని రేఖానాయక్ గుర్తు చేశారు. తొమ్మిదేళ్లుగా ఎమ్మెల్యేగా కొనసాగుతూ ప్రతి పల్లె సమస్యను పరిష్కరించానన్నారు. కేవలం తన స్నేహితుని కోసమే కేటీఆర్ ఖానాపూర్ లో అభివృద్ధి నిధులను ఆపేసి అభివృద్ధి చేయలేదనిపించి ప్రజల్లో ఒక అపోహ సృష్టించరన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ఓడగొట్టడమే తన లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అమాయకులని వారి వెంట ఉండి వారి అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేశానని తనని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. స్థానిక నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ సదమర్ బ్యారేజ్, మానుమూల ప్రాంతాల పల్లె రోడ్లు వేసేందుకు విశేష కృషి చేసినట్లు చెప్పారు. ఈ మేరకు ఈనెల 18న రాష్ట్రానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు వస్తున్న సమయంలో వారి సమక్షంలోనే కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.

**ఆదివాసీల ఓట్లు ఎవరికి**

ఖానాపూర్ నియోజకవర్గంలో ఎస్టీ, లంబాడా, గోండు, తదితరుల ఓట్లు ఉన్నాయి. చాలా కాలంగా ఎస్టీ నియోజకవర్గంలో ఎస్టీ లంబాడా వర్గానికి చెందిన వాళ్లే ఎమ్మెల్యేగా కొనసాగారు. ప్రస్తుతం తుడుం దెబ్బ అనే నినాదంతో గోండులు, లంబాడీలు మధ్య మనస్పర్ధలు వచ్చాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన గోండు సామాజిక వర్గానికి చెందిన వెడుమ బొజ్జూకు గోండుల ఓట్లు ఒక వైపు పోలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లంబాడ సామాజిక వర్గం నుంచి రాథోడ్ రమేష్, ముఖ్య జాన్సన్నా నాయక్, అజ్మీర రేఖ నాయక్ బరిలో ఉంటే గోండు ఓట్లే కీలకం కానున్నాయి. గోండు ఓట్లు వారి సామాజిక వర్గం నుంచి పోటీ చేసే వారికి వేస్తే ఆ అభ్యర్థి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. నియోజవర్గంలో నలుగురు పోటీలో ఉంటే గనక గెలుపోటములు గోండుల ఓట్లతోనే కీలకం కానున్నాయి.



నవదుర్గా యాగంలో ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్ తమిళసై

## నవ దుర్గా యాగంలో పాల్గొన్న గవర్నర్ తమిళసై

**జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్ 15:-**

శామీర్ పేట్ మండలం అలియాబాద్ రత్నాలయంలో నవ దుర్గా యాగం పూర్ణాహుతి ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా కడప పుష్పగిరి పీఠానికి చెందిన శ్రీ శ్రీశ్రీ విద్యాశంకరజీ భారతీ స్వామీజీ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్మరాజ రాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 1008 మంది మహిళా భక్తులు ఏకాత్మ సహస్థ సహస్రర్చన, పంకుమార్చన నిర్వహించారు. వేద పండితులు తమిళసైకి ఆశీర్వాచనాన్ని అందించగా 1998 మంది మహిళలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూరహూతి సందర్భంగా. దాదాపు 10 వేల మందికి పైగా భక్తులు పాల్గోన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జయభేరి, తూంకుంట, అక్టోబర్15:**

ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవరయంజాల్ గ్రామంలోని పదవ తరగతి 20022003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల 20వ సంవత్సరం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ ప్రకృతి వెన్యూలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 80 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తమ 20 సంవత్సరాల జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సాంబ శివారెడ్డి, బాపిరెడ్డి, విజయ్ కుమార్, నర్సింగ్ రావు,రాజశేఖర్ రెడ్డి, వెంకటనారాయణ, రాజ్యలక్ష్మి, కృష్ణ, రమేష్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల శంఖారావం

**జయభేరి, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ నియోజకవర్గం వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల శంఖారావాన్నిపూరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'హుస్నాబాద్ అన్నాదమ్ముళ్లు, అక్కచెల్లలకు నమస్కారాలు. 2018లో శాసనసభ ఎన్నికల మొదటి సభలో నేను ఇక్కడికే వచ్చి ప్రసంగించడం జరిగింది. హుస్నాబాద్ గడ్డ ఆశీర్వాదంతో ఆనాడు 88 సీట్లతో అఖండమైన విజయాన్ని సాధించాం. ఈ సారి కూడా ఇక్కడి నుంచే జైత్రయాత్ర ప్రారంభించాలని పెద్దలు చెప్పారు. హైదరాబాద్‌లో అభ్యర్థులకు బీఫారాలు అందజేసి,



అక్కడి నుంచి మేనిఫెస్టో ప్రకటించి నేను మీ దర్శనానికి వచ్చాను. ఈ సభలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరిని కోరుతున్నా. నేను చెప్పే మాటలు విని విడిచిపెట్టి వెళ్లొద్దు. పట్టణంలో బస్తీలో, గ్రామానికో, తండానికో పోయిన తర్వాత కేసీఆర్ నాలుగు మాటలు చెప్పిండు.. ఇందులో నిజమేంత అని ఆలోచించాలి' అన్నారు.

**కుట్రలు చేసినా ఒక్కొక్కటి చేసుకుంటూ వచ్చాం..**

'తెలంగాణ వచ్చిన తర్వాత బాధ్యత బీఆర్ఎస్‌మీదనే ప్రజలు పెట్టారు. చాలా బాధ్యతగా పెద్ద ఆర్థిక నిపుణులు రాష్ట్రానికి చెందిన, బయట రాష్ట్రాలకు చెందిన రప్పించి రెండుమూడు నెలలపాటు మేధోమథనం చేశాం. ఎక్కడ ఉన్నాం.. ఏం చేయాలి.. ఎక్కడికి పోవాలి.. ఎక్కడ చూసినా కటిక చీకటి. నీళ్లు లేవు. పంటలు పండవు.. బతుకలేక వలసపోయిన వారు కొందరు.. ఇక్కడే ఒంటి సావలేక బతుకుతున్న వారు కొందరు. చాలా ఘోరమైన పరిస్థితులుండేవి. మీ అందరికీ తెలుసు. 1415 సంవత్సరాలు ఏకబీగిన పోరాడి తెలంగాణను ఈ రోజు అనేక రంగాల్లో అందరి సహకారంతో నెంబర్ వన్ స్థానానికి తీసుకుపోయాం. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో, మంచినీటి రంగంలో, పల్లెల్లో పచ్చదనం, పారిశుధ్యం ఏర్పాటు చేయడంలో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక విధానంలో మనకు ఎవరూ పోటీలో లేరు. సాటి కూడా లేరు. పెట్టుబడులు సాధించడంలో, 2025 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడంలో, పారిశ్రామిక విధానం, ఐటీ రంగంలో నెంబర్ వన్‌గా ఉన్నాం. కేంద్రం సహకారం లేకపోయినా.. ప్రతిపక్షాలు గౌరవెల్లి లాంటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఎన్నో కేసులు వేసినా, కుట్రలు చేసినా అధిగమించుకుంటూ ఒకటి ఒకటి చేసుకుంటూ వచ్చాం. అద్భుతమైన విజయాలు కొన్ని సాధించాం' అని వివరించారు. హుస్నాబాద్ గెలుపు.. బీఆర్ఎస్ పార్టీ 95 నుంచి 100 సీట్లు గెలిచేందుకు నాంది కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షించారు. ఇవాళ అనేక విషయాల్లో దేశానికి ఆదర్శం అయ్యాం అని కేసీఆర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలి. ఎమ్మెల్యే సతీశ్ బాబు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటారు. బ్రహ్మాండంగా మీ సేవ కోసం పని చేస్తున్నారు. 60 వేల భారీ మెజార్టీతో గెలుస్తారని విశ్వాసం ఉంది. హుస్నాబాద్ గెలుపు.. 95 నుంచి 100 సీట్లు గెలిచేందుకు నాంది కావాలి. ఈ తొలి బహిరంగ సభలో మీ ఆశీర్వాదం కోరడానికి వచ్చాను. బ్రహ్మాండమైన మేనిఫెస్టోను ప్రకటించాం. బీఆర్ఎస్ మేనిఫెస్టోను ఉధృతంగా ప్రచారం చేయాలి. అద్భుతమైన విజయం సాధించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

**ఇప్పుడు మోటార్లు కాలడం లేదు..**

కాంగ్రెస్ హయాంలో కరెంట్ పరిస్థితి ఎట్ల ఉండేనో ఆలోచించుకోవాలని కేసీఆర్ గుర్తు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలుడు, మోటార్ కాలుడు. వచ్చిన నాలుగు రూపాయాలు దానికే పోవుడే. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే బాయికి రూ. 2 వేల చొప్పున వసూలు చేసి తీసుకుపోయేవారు. ఇప్పుడు మోటార్లు కాలడం లేదు. ఉత్తమమైన నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు.

**భూగర్భ జలాలు పెరిగాయి.. వ్యవసాయానికి స్థిరత్వం వచ్చింది..**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మహాసముద్రం గండి పూర్తి చేయడంతో 10, 12 గ్రామాల్లో ఊటలు పెరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు. ఒక పద్ధతిగా ముందుకు వెళ్తున్నాం కాబట్టి భూగర్భ జలాలు పెరిగాయి. వ్యవసాయానికి అర్థం, స్థిరత్వం వచ్చింది. కంటి నిండా రైతు నిద్ర పోతున్నారు. కడుపు నిండా కరెంట్.. కల్లాల నిండా వడ్లు కనిపిస్తున్నాయి. ఏ గ్రామంలో చూసినా, తారు రోడ్లలో ధాన్యపు రాశులతో లక్ష్మీదేవీ నాట్యం చేస్తున్నట్లు రాశులు కనబడుతున్నాయని కేసీఆర్ తెలిపారు.

**కరువు ప్రాంతంగా ఉన్న చిగురుమామిడి గ్రీన్ ఏరియాగా మారింది..**

మిషన్ భగీరథ ద్వారా నేరుగా గ్రామం ట్యాంకులో నీళ్లు పడుతున్నాయని సీఎం పేర్కొన్నారు. ఇలాంటి స్కీం ప్రపంచంలో ఎక్కడా లేదు. ఐదు సంవత్సరాల నుంచి నీళ్ల సరఫరా బ్రహ్మాండంగా కొనసాగుతోంది. అలా అనేక కార్యక్రమాలు చేసుకున్నాం. చిగురుమామిడి మండలం ఒకప్పుడు కరువు ప్రాంతంగా ఉండే. తోటపల్లి బ్యారేజీ నుంచి నీళ్లు రావడంతో గ్రీన్ ఏరియాగా మారిపోయింది. ఇవన్నీ కూడా మీ కండ్ల ముందున్న నిజాలు అని కేసీఆర్ చెప్పారు.

**సుట్టం చెప్పాడని ఓటు వేయొద్దు..**

'ఎన్నికలు వస్తుంటయ్ ఎవరో ఒకరు గెలుస్తుంటరు. ఎన్నికలు రాంగనే ఆగం కావొద్దు. రౌతు ఏందో.. రత్నం ఏదో ఆలోచించాలి. మనకు పనికి వచ్చేది ఏదో గుర్తు పట్టాలి. ఎవరో చెప్పారని అవలోకగా వేయొద్దు. ఓటు మన తలరాతను మారుస్తుంది. ఓటు తాలూక రాత, జిల్లా రాతను, రాష్ట్రం భవిష్యత్తును మారుస్తుంది. మా బావ మరిది చెప్పిండు. మా సుట్టం చెప్పిండో.. మా మ్యానమామ చెప్పిండని ఓట్లు వేయకూడదు. ఖచ్చితంగా ఆలోచించి స్పష్టమైన అవగాహనతో ఓటింగ్ జరిగినప్పుడు తప్పకుండా ప్రజలు గెలుస్తారు. ప్రజల కోరికలు నెరవేరుతాయి. తొమ్మిదిన్నర సంవత్సరాల కింద తెలంగాణ పరిస్థితి ఎలా ఉండే ఎలా ఉండే.. ఎక్కడ చూసినా భయమయ్యే పరిస్థితి. వలసలు, కరువు, సాగునీరు లేదు.. మంచినీరు లేదు. కరెంటు లేదు. ఆర్థిక పరిస్థితి ఎట్ల ఉంటదో తెలియదు. కొత్తకుండలో ఈగచొచ్చినట్లు కొత్త సంసారం. ఎక్కడ మొదలుపెట్టాలి. ఎక్కడికి తీసుకుపోయావాలి.. ఏవిధంగా పైకి వెళ్లాలని.. రాష్ట్రంలో ఉన్న యావత్ ప్రజానీకాన్ని ఎలా ఆదుకోవాలనే జఠిలమైన సమస్య నా ముందు ఉండేది' అన్నారు.



**గౌరవెల్లి, శనిగరం ప్రాజెక్టులు పూర్తి చేస్తాం..**

హుస్నాబాద్‌కు కావాల్సిన పనులు రెండు మూడు ఉన్నాయి.. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత ఐదారు నెలల్లో యుద్ధప్రతిపాదన పూర్తి చేసి ఇదే హాదాలో వచ్చి నీళ్లు వదులుతాం. శనిగరం ప్రాజెక్టు ప్రధాన కాల్వ పూర్తి కావాలని కోరుతున్నారు. ఆ ప్రాజెక్టు కట్ట లీకేజీలకు మరమ్మతులు చేస్తాం. ఈ ప్రాజెక్టును కాళేశ్వరంతో కలిపాం కాబట్టి గోదావరి నీటితో పంటలు పండుతాయి. వీరభద్ర స్వామి ఆలయం బాగా ఉంది. కొత్త కొండ జాతరకు చిన్నతంలో నేను కూడా వచ్చి మిఠాయి తిన్నాను. మన జానపదులు వచ్చి కొలిచే ఆలయం అది. దాన్ని తప్పకుండా అభివృద్ధి చేస్తాం. సిద్దిపేట - ఎల్కతుర్తి రహదారిని విస్తరించాలని కోరారు. దాన్ని కూడా పరిశీలన చేస్తాం. ముల్కనూరులో కొత్త బస్టాండ్, ఎల్కతుర్తిలో ప్రభుత్వ కాలేజీ మంజూరు చేయిస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.



**హుస్నాబాద్‌లో కనుచూపు మేర పంట పొలాలే..**

ఒకప్పుడు హుస్నాబాద్ కరువు ప్రాంతమని కేసీఆర్ గుర్తు చేశారు. కానీ ఇవాళ హెలికాప్టర్ నుంచి చూస్తుంటే చాలా ఆనందం కలిగింది. కనుచూపు మేర పంట పొలాలు కనబడుతున్నాయి. చెక్ డ్యాంలు కట్టుకున్నాం, ప్రాజెక్టులను కట్టుకున్నాం. దేవాదుల, తోటపల్లి బ్యారేజీ నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నాం. ఎన్నికల తర్వాత మూడు నాలుగు నెలలు కష్టపడితే.. లక్ష ఎకరాలకు నీళ్లందించే ప్రాజెక్టులు కూడా పూర్తవుతాయని సీఎం తెలిపారు.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

**జయభేరి, మేడ్చల్ :**

గండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మేడ్చల్ మండలంలోని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండ్లపోచంపల్లి, పలు గ్రామాల్లో ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి అమ్మవారిని నెలకొల్పారు. నవరాత్రుల్లో అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో దర్శనమియ్యనున్నారు. మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పూజల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి, రవీందర్ గౌడ్, యాదిరెడ్డి, మలిగే అశోక్, కిషన్, మధు, కృష్ణ,శ్రీధర్, నరేష్, నవీన్, కొండల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**జయభేరి, మేడ్చల్ :**

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని మాజీ జడ్పిటిసి కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఏఐసిసి ప్రకటించడంతో గుండ్లపోచంపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా పేల్చి,స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ.. మేడ్చల్ ప్రజలు చమకూర మల్లారెడ్డి చేస్తున్న అరచకలతో విసిగిపోయి ఉన్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కు మద్దతు ఇచ్చి మల్లారెడ్డికి బుద్ధి చెబుతారని తెలిపారు. వజ్రేష్ యాదవ్ మేడ్చల్ లోకల్ అభ్యర్థి అని మల్లారెడ్డి నాన్ లోకల్ అని విమర్శించారు.



మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రిగా ఉన్న మల్లారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గడిలా యాదిరెడ్డి, మరీలమ్మ, కృష్ణా రెడ్డి, సురేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, కమ్మరి బుషణం, సాయిపేట మల్లేష్, మలిగే కిషన్, నందు, వినోద్, నవీన్, షబీర్, బలారాజు, బండారి అనిల్, గడిలా రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**జయభేరి, మేడ్చల్ :**

కొద్ది సంవత్సరాలుగా పార్టీ నిర్ణయం కోసం వజ్రేష్ యాదవ్ ఓపికతో ఉన్నందున నేడు సరైన ఫలితం లభించిందని మేడ్చల్ మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదివారం తెలంగాణ సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల జాబితాలో తోటకూర వజ్రేష్ యాదవ్ పేరును ప్రకటించినందున కాంగ్రెస్ నాయకులు మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని నాయకులు



ధీమా వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి ఓటమి ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాఘువేందర్ గౌడ్,కౌన్సిలర్ చాపరాజు, మండల సీనియర్ నాయకుడు రేగు రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ముదిరాజ్, రవితేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజీనామాల బాటపట్టిన నేతలు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ గేరు మార్చి స్పీడు పెంచింది. ఆదివారం 55 మందితో తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. కాగా ప్రకటించిన 55 మంది అభ్యర్థుల్లో 12 మంది కొత్త అభ్యర్థులు ఉన్నారు. రెండు టికెట్ల హామీతో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావుకు మల్కాజిగిరి, ఆయన తనయుడు మైనంపల్లి రోహిత్ కు మెదక్ టికెట్ కాంగ్రెస్ పార్టీ కేటాయించింది. అలాగే సీపీఎం డిమాండ్ చేసిన భద్రాచలంలో పొడెం వీరయ్యకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. ఇచ్చినా మాట ప్రకారం చెన్నూరు, కొత్తగూడెం టికెట్లను సీపీఐకి కేటాయించింది. అలాగే ఇటీవలే సొంత గూటికి చేరిన వేముల వీరేశానికి నకిరేకల్ టికెట్ కాంగ్రెస్ పార్టీ కేటాయించింది. అయితే నిన్న మొన్నటి వరకూ వరుస చేరికలతో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి అసంతృప్తి నేతలు,ఆశావహులు రాజీనామా దెబ్బ మాత్రం కాస్త గట్టిగానే తగులుతునట్టు తెలుస్తుంది.

**ఉప్పల్ కాంగ్రెస్ నేతల రాజీనామా**

మొన్న మెదక్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిన్న సీనియర్ నేత, మాజీ పీసీసీ పొన్నాల లక్ష్మయ్య, నేడు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆయనతో పాటు, ఆయన సతీమణి ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష కూడా కాంగ్రెస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పారు. కాగా ఉప్పల్ కాంగ్రెస్ టికెట్ ఆశించిన సోమశేఖర్ రెడ్డి టికెట్ మరో కాంగ్రెస్ నేత పరమేశ్వర రెడ్డికి కేటాయించడంతో తీవ్ర అసంతృప్తితో కాంగ్రెస్ నుంచి వైదొలిగారు. ఇదిలా ఉండగా ఇదే ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన మరో కాంగ్రెస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. రాగిడి లక్ష్మారెడ్డి సైతం ఈసారి ఉప్పల్ టికెట్ ఆశించారు. టికెట్ దక్కకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు.

**కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి సెగలు**

ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన జూపల్లి కృష్ణారావుకు కొల్లాపూర్ టికెట్ కేటాయించడంతో ముందు నుంచి పనిచేసిన చింతలపల్లి జగదీశ్వర్ రావు అనుచర వర్గం అసంతృప్తితో కొల్లాపూర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కటౌట్లు చింపేసి, కాంగ్రెస్ పార్టీ జెండాలను తగలబెట్టారు. ఈసారి కొల్లాపూర్, జూపల్లి కృష్ణారావు ఎలా గెలుస్తారో తాము చూసుకుంటాం అంటూ సవాల్ విసురుతున్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి పార్టీ టికెట్లను అమ్ముకుంటున్నారని జూపల్లి లాంటి అవినీతిపరులు కొనుక్కుంటున్నారు అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సకల జనుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా..

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో - మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతన్న సాదారణ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా మ్యానిఫెస్టో విడుదల చేశారని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబురాలలో ఆయన పాల్గొని టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్లలో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలలో కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేస్తామని కేసీఆర్ తెలిపారని, ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంచడంతో పాటు దళిత బంధు, రైతు బంధు కొనసాగిస్తూ మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేస్తామన్నారని తద్వారా సంబంధ వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో మరో మారు తెలంగాణ గడ్డపై గులాబీ జెండా ఎగరడం తథ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్,బచ్చరాజు, అమర్ సింగ్, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, ఇర్ఫాన్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, బండి సతీష్,మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, సుక్క జయందర్,జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్, నిర్మల, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ బీఆర్ఎస్ లోకి మల్లాపూర్ టిజెఎస్ కార్యకర్తలు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో మల్లాపూర్ డివిజన్ టీజేఎస్ నాయకుడు వేల్పుల సురేష్ వారి బృందంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై, రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామని తెలియజేస్తూ.. బివిల్ ఆర్ గెలుపు కోసం పనిచేసి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మంత్రి మల్లన్న నీ నిధుల జాడ ఎక్కడా..?

**జయభేరి, మేడిపల్లి,అక్టోబర్ 15:**

రానున్న ఎన్నికలు అవినీతిలో కూరుకుపోయినా బిఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు అభివృద్ధిని ఆకాంక్షించే సామాన్య ప్రజల పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేయబోయే ఆరు గ్యారెంటీ ల పథకం ప్రచారంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో 25వ డివిజన్,12వ డివిజన్, 13వ డివిజన్ లలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు దోపిడికి గురయ్యారని, ఈ దోపిడిని అరికట్టేందుకు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పథకాన్ని రూపొందించిందని, ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కూడా ఆయన మల్లారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కు తన నిధుల నుంచి ఎన్ని నిధులు కేటాయించారో ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అవినీతిలో కూరుకుపోయిన మంత్రి మల్లారెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,సీనియర్ నాయుకులు నర్సింగ్,బొమ్మక్ రమేష్,పోగుల వీర రెడ్డి,దేవరకొండ వీరాచారి, చింతల శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గుప్త,తోటకూర అశోక్ యాదవ్,హరినాథ్ రెడ్డి,జ్ఞానేశ్వర్,తోటకూర రాజు యాదవ్,రాపోలు ఉపేందర్,జెన్న రాజు,తోటకూర విజయ్ యాదవ్,పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,అమరేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ గౌడ్,రాపోలు రామస్వామి, చీరాల జంగయ్య,మధు గౌడ్,లింగం గౌడ్,గణేష్ నాయక్,సురేష్,రాపోలు రాము,అరవింద్,యూత్ నాయకులు సిలివేరి విజయ్,శ్రవణ్ రెడ్డి,గడ్డం సాయి,జడిగే మహేష్,జడిగే వినోద్,భాస్కర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వినయ్,అరుణ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఇంటర్నల్ టోర్నమెంటు

**బహుమతి ప్రధానం చేసిన తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల సత్యనారాయణ**

**జయభేరి, మేడిపల్లి,అక్టోబర్ 15:**



బోడుప్పల్ లోని ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో క్రిడ్జీ నిర్వాహకులు కృష్ణారెడ్డి ఆద్వర్యంలో ఇంటర్నల్ టోర్నమెంటు ను నిర్వహించారు. రెండు రోజులపాటు సాగిన పోటీలలో ప్రథమ బహుమతి భరత్,అభయ్ ద్వితీయ బహుమతి శ్రీనివాస్,సురేష్. తృతీయ బహుమతి రామ కృష్ణ, పుల్లారావు గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల సత్యనారాయణ విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరదృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. బ్యాడ్మింటన్ ఆడడం వలన ఆస్తమా లాంటి రోగాలు దరి చేరవని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించిన కృష్ణా రెడ్డికి, ఐ స్పోర్ట్స్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత సూర్య, కోచ్ అశోక్ కు అభినందనలు తెలిపారు. నిర్వాహకులు కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం రోజు కొంత సమయం కేటాయిస్తే ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. మా విద్యాసంస్థ ద్వారా ఎంతో మందికి ఐఐటి, జేఈఈ, నీట్ లో ర్యాంకులు సాధించినారు ముందు ముందు కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు చంద్రం, రాజేష్,గోపాల్ రావు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ లో చేరికలు

**జయభేరి, ఉప్పల్ :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై రావుల శ్రీధర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మల్లాపూర్ యువ నాయకుడు ఉస్మాన్. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఉప్పల్ ఎలక్షన్ ఇంచార్జి TSEWIDC ఛైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ కు చెందిన యువ నాయకుడు ఉస్మాన్ కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన తో పాటు పెద్ద ఎత్తున యువకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.




హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెటిఆర్ తో పటు పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి.

**జయభేరి, ఉప్పల్**

## జర్నలిస్టు వాసుపై దాడి హేయమైన చర్య

**రౌడీ షీటర్ల అండ దండలతో జర్నలిస్టుపై దాడి.. జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.. జర్నలిస్ట్ పై దాడి చేసి జర్నలిస్ట్ పైనే కేసు పెట్టిన వైనం**

**జయభేరి, శామీర్ పేట,అక్టోబర్15 :**



సమాజానికి నాలుగు పిల్లర్లు న్యాయం, చట్టం, రాజకీయం, నాలుగో పిల్లర్ మీడియా అలాంటి జర్నలిస్టుల పైన దాడులు చేస్తున్న కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టం చేయాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. శుక్రవారం అలియాబాద్ చౌరస్తాలోని పిస్తా హౌస్ హోటల్ దగ్గర సిఎంఆర్ కన్వెన్షన్ హాల్లో మంత్రి మల్లారెడ్డి నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని అనంతరం బయటికి శామీర్ పేట్ విశాలభారతి దినపత్రిక విలేఖరి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో బాగంగా తన వాహనం వైపు వెళుతుంటే వేణు అనే వ్యక్తి వచ్చి జర్నలిస్టు వాసును దుర్భాషలాడాడు. అంతేకాకుండా అతనిపై దాడి చేశాడు. ఆ దాడిలో వాసు కుడిచేతి నాలుగవ వేలిని కోరకడంతో పళ్ళు లోపలికి దిగాయి. దీంతో జర్నలిస్టుల వాసుపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి మరొకసారి పునరావృతం కాకుండా చూడాలని స్థానిక విలేకరులు పరుశురాం ,రవి గౌడ్,రాము, సత్యనారాయణ ,అమర్,డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రతిపక్ష కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేటటువంటిది జర్నలిస్టు వృత్తి అని, అలాంటి వృత్తిలో సేవలు అందించే వాసుపై దాడి చెయ్యడం హేయమైన చర్యని అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిజానికి మరింత గౌరవం పెరుగుతుందని ఆశించాము కానీ దురదృష్టవశాత్తు సమాజంలోని కొన్ని దుష్టశక్తులు జర్నలిస్ట్ లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.




## అబ్దుల్ కలాం ఆశయాలు కొనసాగించాలి: అఫ్జల్ ఖాన్

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్15:**

ఆదివారం శామీర్ పేట లో మిస్సైల్ మ్యాన్ గా పేరొందిన ఎపిజే అబ్దుల్ కలాం గారి 92 వ జయంతి సందర్భంగా కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు 11 వ రాష్ట్రపతి గా భారతావని కి ఆయన చేసిన సేవలు మరువలేనివని, శాస్త్ర వెత్తగా అంతకు మించి సేవలు అందించారని అన్నారు. విద్యార్థులకు మంచి మార్గ నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి ఎపిజె అబ్దుల్ కలాం అని, ఆయన ఆశయాలను కొనసాగించి భారత దేశపు కీర్తిని మరింత పెంపొందించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పి నర్సింహ రెడ్డి, మహ్మద్ నిసార్, అహ్మద్ ఖాన్, రితేష్, మహేష్ ,సంతోష్,రాజు, జహీర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు .



## ఘనంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

**బాల త్రిపుర సుందరి దేవి గా అమ్మవారి దర్శనం**

**జయభేరి, శామీర్ పేట్, అక్టోబర్ 15:**

శామీర్ పేట్ మండల కేంద్రం లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన శ్రీ దుర్గా విఘ్నేష్ యూత్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలు అమ్మవారు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. 25వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి నిర్వహించే నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించే ఉన్నట్లు శ్రీ దుర్గా విగ్నేష్ సభ్యులు తెలిపారు రోజుకు అవతారం అమ్మవారికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది వారు తెలిపారు. మొదటి రోజు ఆదివారం పూజా కార్యక్రమంలో భాగంగా అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకారాలు భక్తులకు దర్శనమిచ్చారని చెప్పారు. బాల త్రిపుర సుందరి దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్దమర్రి లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**జయభేరి, శామిర్ పేట్, అక్టోబర్ 15**



మూడుచింతలపల్లి మండల పరిధిలోని ఉద్దమర్రి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గ్రామంలోని శివాలయంలో శ్రీ రామ భజన బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు మొదటి రోజు బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం ఏడు గంటలకు పూజా కార్యక్రమం, సుప్రభాత సేవ తో అమ్మవారికి సుమారు 35 మంది అమ్మవారి దీక్ష స్వాముల చేత త్రిగుళ్ళ మాధవ శర్మ(దేవీఉపాసకులు)దేవి చతుషష్టి ఉపచార పూజ లలితా సహస్రనామ కుంకుమార్చనలు లోకాకళ్యాణార్థం సుభిక్షంగా ఉండాలంటూ,పూజలు జరిపారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో బాలా త్రిపుర సుందరి దేవి రూపంలో దర్శనం కల్పించి తీర్థప్రసాద వితరణ చేశారు. గ్రామంలోనీ భక్తుల తో పాటు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం 2000, 2001 పదోవ తరగతి జెడ్ పి హెచ్ ఎస్ ఉద్దెమర్రి కి చెందిన పూర్వ విద్యార్థులందరు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భజన బృందం సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కుటుంబ కళహాలతో వివాహిత ఆత్మహత్య

**జయభేరి, అక్టోబర్ 15 :-**

కుటుంబ కళహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన శామీర్ పేట్ మండలం లాల్ గాడి మలక్ పేట్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు... కొల్తుర్ గ్రామానికి చెందిన ప్రవళిక (25) గత 5 సంవత్సరాల క్రితం. లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన రాముతో ప్రేమ వివాహం చేసుకోగా ఇద్దరు సంతానం. కాగా కుటుంబ కళహాలతో మానసికంగా ఇబ్బందులు పడింది. ఆదివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది,విషయాన్ని గమనించిన స్థానికులు కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృదేహానికి శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

జయభేరి
సినిమా



# అతని నుంచి సమంతకు మిడ్‌నైట్ మెసేజ్..

చివరిసారిగా ఖుషి మూవీతో అలరించిన ముద్దుగుమ్మ సమంత సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. అందుకే తన జీవితంలో జరిగే వాటిని పోస్ట్ చేస్తూ ఉంటుంది. తాజాగా సమంతకు అర్ధరాత్రి వచ్చిన ఓ మెసేజ్ స్క్రీన్ షాట్ తీసి మరి చూపించింది. టాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి ఏ మాయ చేశావే సినిమాతో అడుగు పెట్టిన బ్యూటిఫుల్ సమంత తర్వాతి కాలంలో స్టార్ హీరోయిన్ రేంజ్ సంపాదించుకుంది. ఆ మధ్య లేడి ఒరియెంటెడ్ చిత్రాలు చేసి మంచి హిట్ కొట్టింది. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్, యశోద సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టగా.. విజయ్ దేవరకొండతో చేసిన ఖుషి మాత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఓటీటీలో ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తోంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం సమంత సినిమాలకు దూరంగా ఉంది. ఆమె ఖుషికి ముందు కమిట్ అయిన సిటాడెల్ ఇండియన్ అడాప్షన్ సిరీస్ వంటివి పూర్తి చేసి రెస్ట్ తీసుకుంటోంది. మయోసైటిస్ చికిత్స కోసం సామ్ అమెరికా కూడా వెళ్లింది. అక్కడే పూర్తిగా కోలుకునేందుకు చికిత్స తీసుకుంటుంది. అయితే, తన జీవితంలో జరిగే ప్రతి విషయాన్ని, వెకేషన్స్ వంటివాటిని సోషల్ మీడియాలో పంచుకుంటుంది సామ్. తాజాగా తన జిమ్ ట్రైనర్ జునైద్ షేక్ మెసేజ్ గురించి రివీల్ చేసింది. సండే నాడు జిమ్ నుంచి కాస్తా రెస్ట్ తీసుకుందామని సమంత అనుకుంది. కానీ, సుమారు రాత్రి 11 గంటల సమయంలో జిమ్ ట్రైనర్ జునైద్ షేక్ మెసేజ్ పెట్టి మరి సామ్‌కు గుర్తు చేశాడు. నాకు బాడీ పెయిన్స్ ఉన్నాయి. ఇవాళ రెస్ట్ తీసుకుంటాను అని సమంత రిప్లై ఇచ్చింది. దానికి నేను ఇక్కడే ఉన్నాను అన్నట్లుగా జునైద్ తెలిపాడు. అంటే అప్పటికే జిమ్‌కు జునైద్ వచ్చి ఉన్నాడని అర్థం అవుతోంది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్ తీసి ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది సమంత. వాట్సాప్ స్క్రీన్ షాట్ పిక్ స్టోరీ తర్వాత మరో ఫొటోను షేర్ చేసింది సమంత. అందులో సామ్ పింక్ కలర్ జిమ్ వేర్‌లో పుషప్ చేస్తూ కనిపించింది. ఈ ఫొటోకు "మరో దారుణమైన సండే" అని క్యాప్షన్ రాసుకొచ్చింది సమంత. ఆదివారం పూట విశ్రాంతి తీసుకుందామనుకున్న సమంతను తన జిమ్ ట్రైనర్ వదలడం లేదన్నట్లుగా సోషల్ మీడియా వేదికగా పంచుకుంది.



# ‘గోల్డ్ ఐఫోన్’ పోగొట్టుకున్న బాలీవుడ్ బ్యూటీ

వన్డే ప్రపంచకప్‌లో భాగంగా శనివారం (అక్టోబర్) భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరిగింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను చూసేందుకు చాలా మంది సినీ సెలెబ్రిటీలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా వచ్చారు. చిరకాల ప్రత్యర్థుల మధ్య క్రికెట్ పోరును ఎంజాయ్ చేశారు. ఈ భారత్, పాక్ మ్యాచ్‌కు నటి ఊర్వశి రౌతేలా కూడా వచ్చారు. మ్యాచ్‌కు వెళ్లే ముందు టికెట్లతో తన ఫొటోను కూడా షేర్ చేశారు. అయితే, మ్యాచ్‌కు వెళ్లిన ఆమెకు ఓ ఇబ్బంది తలెత్తింది. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్‌కు హాజరైన సమయంలో ఊర్వశి రౌతేలా గోల్డ్ ఐఫోన్ పోయింది. ఈ విషయాన్ని నేడు (అక్టోబర్ 15) ఆమె ట్వీట్ ద్వారా వెల్లడించారు. “అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో నా 24 క్యారెట్ల గోల్డ్ ఐఫోన్ పోయింది. ఒకవేళ ఎవరికైనా కనిపిస్తే.. సాయం చేయండి. వీలైనంత త్వరగా నాకు తెలియజేయండి” అని ఊర్వశి రౌతేలా ట్వీట్ చేశారు. అహ్మదాబాద్ పోలీసులు, నరేంద్ర మోదీ స్టేడియం అకౌంట్‌కు ఈ ట్వీట్‌ను ట్యాగ్ చేశారు. అలాగే, ఈ విషయంలో సాయం చేయగలిగే ఎవరికైనా ట్యాగ్ చేయాలంటూ నెటిజన్లను కోరారు. ఊర్వశీ రౌతేలా ట్వీట్‌కు అహ్మదాబాద్ పోలీసులు స్పందించారు. మొబైల్ ఫోన్ వివరాలు తెలుపండి అంటూ రిప్లై ఇచ్చారు. ఆ తర్వాత పోలీస్ కంప్లైట్ ఇచ్చిన కాపీని కూడా ఊర్వశి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఐఫోన్‌ను అచ్చమైన బంగారంతో ఊర్వశీ రౌతేలా కస్టమైజ్ చేయించుకున్నారు. సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది టాలీవుడ్‌లో వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద సినిమాల్లో స్పెషల్ సాంగ్‌లో చిందేశారు బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి. ఇక తదుపరి బాలీవుడ్ సినిమా దిల్ హై గ్రేలో కనిపించనున్నారు.



# కంటెంట్‌కు విలువ లేదు!

బాలీవుడ్ ఇండస్ట్రీలో తనలాంటి వాళ్లకు అంతగా ప్రోత్సాహం ఉండదని, కొత్తదనాన్ని అంత త్వరగా అంగీకరించరని సంచలన వ్యాఖ్యలు చేసింది అగ్ర కథానాయిక తాప్సీ. గత కొంతకాలంగా తెలుగు చిత్రసీమకు దూరంగా ఉంటున్న ఈ భామ హిందీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో సత్తా చాటుతున్నది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ పరిశ్రమపై విమర్శలు చేసింది తాప్సీ. సినిమాలకు కంటెంట్ మాత్రమే ముఖ్యం కాదని, ఈ విషయం తాను నిర్మాతగా మారిన తర్వాత అర్థమైందని ఈ అమ్మడు చెప్పుకొచ్చింది. ‘బాలీవుడ్‌లో కథ వినగానే ‘హీరో ఎవరు’ అని అడుగుతారు. నేను హీరోయిన్‌గా ఎన్నో సినిమాలు చేశాను. ఏరోజూ హీరోలు, సహనటులు ఎవరని అడగలేదు. కథ నచ్చితే సినిమా ఓకే చేశాను’ అని తెలిపింది. ఇంకా మాట్లాడుతూ ‘ప్రస్తుతం పెద్ద సినిమాలకు మాత్రమే తగినంత ప్రచారం లభిస్తున్నది. చిన్న సినిమాల డిజిటల్ హక్కులను రిలీజ్‌కు ముందే చాలా తక్కువ ధరకు సొంతం చేసుకుంటున్నారు. ఇండస్ట్రీ బిజినెస్‌పై అది తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇక చిన్న సినిమాల గురించి పట్టించుకునే వారే లేరు. కొత్త కంటెంట్‌ను ప్రోత్సహించే విషయంలో ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. నాలాంటి వారు అలా ప్రయత్నిస్తే ఎలాంటి మద్దతు లభించదు. ఇలాంటి విషయాల్లో చాలా మార్పులు రావాల్సిన అవసరం ఉంది’ అని తాప్సీ పేర్కొంది.

# మణిమేఖల రాజకీయం

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ స్పై థ్రిల్లర్ చిత్రం ‘డెవిల్’. ‘ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్’ ఉపశీర్షిక. స్వీయ దర్శకనిర్మాణంలో అభిషేక్ నామా తెరకెక్కిస్తున్నారు. సంయుక్త మీనన్ కథానాయిక. మాళవికా నాయర్ కీలక పాత్రలో కనిపించనుంది. ఆదివారం ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె రాజకీయ నాయకురాలు మణిమేఖల పాత్రలో కనిపించనుంది. రెట్రో లుక్‌తో ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది. కథాగమనంలో మణిమేఖల పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాలో బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ పాత్రలో హీరో కల్యాణ్‌రామ్ కనిపించబోతున్నారు. నవంబర్ 24న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్ర ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్ ఎన్, నిర్మాత, దర్శకత్వం: అభిషేక్ నామా.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com